క్లుప్తంగా

నేడు మహాలక్ష్మి ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ధరూరు: కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్ల పంపిణీకి రంగం సిద్ధమైంది. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద శుక్రవారం మహాలక్ష్మి ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరు కానున్నట్లు ఎంపీడీఓ మంజుల, ఎంపీఓ కృష్ణమోహన్‌లు తెలిపారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల అందజేత



అలంపూర్ రూరల్: మండలంలోని భీమవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. 600 కార్డులకు గాను 391 లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయుడు, వీఓఏ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



అలంపూర్: అనారోగ్యంతో మృతి చెందిన డ్రైవర్ కుటుంబానికి అండగా ఉంటామని సీఐటీయూ అనుబంధ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. అలంపూర్ పట్టణంలోని అక్బర్‌పేటకు చెందిన డ్రైవర్ జాఫర్ అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. డ్రైవర్స్ యూనియన్ సభ్యులు గురువారం పరామర్శించారు. ఆ కుటుంబానికి రూ.10,840 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, ప్రధాన కార్యదర్శి రాజు, డ్రైవర్స్ యూనియన్ నాయకులు సాయిబాబు, బుజ్జి, సునీల్, మౌలాలి, శేషు, రాముడు, రాజు, తిక్కన్న, అన్వర్, వలి, శివ, నజీర్, రవి ఉన్నారు.

విద్యుదాఘాతంతో స్వామి మందిరం దగ్ధం



కేటీదొడ్డి: విద్యుదాఘాతంతో శాంతి స్వామి మందిరం పూర్తిగా దగ్ధమైన సంఘటన గురువారం సాయంత్రం మండలంలోని ఇర్కిచేడులో చోటు చేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. గ్రామ శివారులో శాంతి స్వామి మఠం ఏర్పాటు చేసుకొని మఠానికి వచ్చే ప్రజలకు ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధించేవారు. విద్యుదాఘాతం వల్ల మఠంలో వంటసామగ్రి, విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. అప్రమత్తమైన నిర్వాహకులు మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఆస్తినష్టం రూ.2 లక్షలు ఉంటుందని వారు పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



అయిజ: ప్రజాభవన్ ముట్టడి సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్తుండగా, పోలీసులు గురువారం ముందస్తు అరెస్ట్ చేశారు.
ఎర్రవల్లి: ఉమ్మడి ఇటిక్యాల మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులను ఇటిక్యాల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులను ఎస్‌ఐ వెంకటేష్ సిబ్బందితో కలిసి ఎర్రవల్లి కూడలిలో అదుపులోకి తీసుకొని పీఎస్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కృష్ణసాగర్, రఘుసాగర్, పరిపూర్ణాచారి, వీరన్న, నరసింహ ఉన్నారు.
ఉండవెల్లి: మండల కేంద్రంలోని సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. చలో ప్రజాభవన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్దిలేటి, వెంకటేశ్వర్లు, ఏఎస్‌ఐ సుబ్బారెడ్డి, పోలీసులు ఉన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన

ఎర్రవల్లి: ఇటిక్యాల మండలంలోని వావిలాల గ్రామంలో ఎస్‌ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం సామాజిక అంశాలతో పాటు పోలీస్ చట్టాలపై కళాబృందం సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాధమ్మ, కళా బృందం సభ్యులు కృష్ణ, రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

ప్రయాణికులకు సౌకర్యాలు నిల్



బస్సు షెల్టర్ లేని ఎర్రవల్లి కూడలి

- మండుటెండలో బస్సుల కోసం ఎదురుచూపులు
- మహిళల బాధలు వర్ణనాతీతం
- కనీస వసతులు కల్పించాలని వినతి

ఎర్రవల్లి: మండుటెండలో ఆర్టీసీ బస్సుల కోసం రోడ్లపై ఎదురుచూసే ప్రయాణికులు ఎర్రవల్లి మండల కేంద్రంలోని కూడలిలో నిత్యం కనిపిస్తారు. ఎర్రవల్లి చౌరస్తా నుంచి వివిధ ప్రాంతాలకు వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. కర్నూలు, హైదరాబాద్, గద్వాల వైపు వెళ్లేందుకు బస్సుల కోసం ఎదురు చూస్తూ మండుటెండలు నిల్చున్నారు. మహిళలు, విద్యార్థినుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. ఎండలో రోడ్డుపై నిలబడలేక, నీడకోసం ఎటూ పోలేక సతమతమవుతున్నారు. కూడలిలో కనీసం టాయిలెట్స్, మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో వారి బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. వసతుల కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గద్వాల రోడ్‌లో ఎండను తాళ లేక కిరాణం షాపు ఎదుట నిల్చున్న ప్రయాణికులు

ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

నిత్యం రద్దీగా ఉండే ఎర్రవల్లి చౌరస్తాలో ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడం సమస్యగా మారింది. కూడలిలో కనీస వసతులు కల్పించడంపై దృష్టి పెట్టడం లేదు. మహిళలు చీరకొంగులను, యువతులు చున్నీలను, విద్యార్థులు పుస్తకాలను, ఉద్యోగులు బ్యాగులను నెత్తిన పెట్టుకొని ఎండకు, వానకు కాస్త ఉపశమనం పొందాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి త్వరగా సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కనీస వసతులు కల్పించాలి..



ఎర్రవల్లి కూడలిలో బస్సుల కోసం నిల్చోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. బస్సులు ఆగే దగ్గర ప్రయాణికులు నిల్చోవడానికి నీడ కరువైంది. ఎండను తాలలేక నెత్తిన బ్యాగును పెట్టుకొని నిలబడుతున్నాను. కూర్చోవడానికి ఎలాంటి వసతి లేదు. అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలి.

– రాజాచారి, ప్రయాణికుడు

అధికారులకు పలుమార్లు విన్నవించాం



నిత్యం రద్దీగా ఉండే ఎర్రవల్లి కూడలిలో టాయిలెట్స్, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని పలుమార్లు జిల్లా అధికారులకు విన్నవించాం. ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీనివల్ల నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

– జోగుల రవి, మాజీ సర్పంచ్, ఎర్రవల్లి పంచాయతీ

ఓటర్ జాబితాను సరి చూసుకోవాలి



అలంపూర్‌లో రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ



ధరూరులో రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ మంజుల

అలంపూర్: గ్రామాల్లో ఉన్న ఓటరు జాబితాలో తమ పేర్లను సరి చూసుకోవాలని ఎంపీడీఓ పద్మావతి సూచించారు. అలంపూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ఓటర్ల ప్రచురణ జాబితా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డుపై అతికించినట్లు తెలిపారు. మండల పరిషత్ నోటీస్ బోర్డు కార్యాలయం వద్ద ప్రదర్శించినట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల 21 వరకు చెప్పాలని సూచించారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఫయాజ్ బాష, జూనియర్ అసిస్టెంట్లు కల్యాణ్, మహేష్, రాజకీయ పార్టీల నాయకులు అడ్డాకుల రాము, నరసింహ, పెద్దబాబు, ముజీబ్, అహ్మద్ ఉన్నారు.

మల్దకల్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఎలాంటి అభ్యంతరాలున్న ఈనెల 26లోపు తెలియజేయాలన్నారు. 28న తుది జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పెద్దన్న, సీనియర్ అసిస్టెంటు సూర్యప్రకాష్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి, టీఆర్‌ఎస్ మండల నాయకులు వెంకటన్న, బీఎస్పీ నాయకులు గోవిందు పాల్గొన్నారు.

గట్టు: ఓటరు జాబితాపై మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో ఎంపీడీఓ చెన్నయ్య సమావేశం నిర్వహించారు. పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు జాబితాపై ఎంపీడీఓ తిరుపతన్న వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు.

ధరూరు: ఓటరు జాబితా విషయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళ్తామని, ఇందులో ఎలాంటి ఏక పక్ష నిర్ణయాలు ఉండవని ఎంపీడీఓ మంజుల అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా ప్రధాన రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్, నాయకులు రాజేష్, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్: ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే ఎంపీడీఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ రామకృష్ణ ఆయా పార్టీలకు చెందిన నాయకులను కోరారు. వడ్డేపల్లి మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీఓ ఖాజామొయినొద్దీన్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి: ఇటిక్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్ వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాయకులు, తదితరులు ఉన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

అలంపూర్ రూరల్: దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు రెపల్లె దేవదాస్, గంటెపోగు రాజులు డిమాండ్ చేశారు. మండలంలోని లింగన్‌వాయిలో దళిత వాడలను గురువారం సందర్శించి దళితుల సమస్యలపై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో దళితులు అనేక సమస్యలతో బాధ పడుతున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలకు కాంపౌండ్ లేక విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. దళితవాడకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు. ఇళ్లు లేని దళిత కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

విద్యుదాఘాతానికి గురైన దళిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రెపల్లె దేవదాస్, గంటెపోగు రాజులు డిమాండ్ చేశారు. లింగన్‌వాయిలో వారు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన దళిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



దళిత మహిళలతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

తక్కశిలలో మానవహారం

ఉండవెల్లి: మండలంలోని తక్కశిల గ్రామంలో భవిష్య భారత్ కార్యక్రమాన్ని వైద్యులు నిర్వహించారు. బస్టాండ్ ఏరియాలో గురువారం స్వచ్ఛ భా రత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు శుభ్రం చేశారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు నాగేషయ్య, బీసన్న, అంగ న్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



తక్కశిలలో మానవహారం నిర్వహిస్తున్న ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు

ఆర్థికసాయం

ఎర్రవల్లి: మండల కేంద్రానికి చెందిన ఉప్పరి విష్ణు గుండె పోటుతో అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డెప్ప, అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన చేయూత సభ్యులు రూ.20వేల నగదును బాధితులకు అందజేశారు.

మహిళా కానిస్టేబుల్‌కు ఘన నివాళి



కేటీదొడ్డి: పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రావణి బుధవారం నాగార్జున సాగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, గురువారం వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం యాపర్ల గ్రామంలో మహిళా కానిస్టేబుల్ శ్రావణి పార్థివ దేహానికి కేటీదొడ్డి ఎస్‌ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది మార్కెట్‌యార్డు చైర్మన్ కుర్వ నల్ల హనుమంతులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2020లో పోలీస్‌శాఖలో నియామకమై సేవలను అందించారని, శ్రావణి మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అని అన్నారు. అంత్యక్రియల ఖర్చులకు గాను రూ.20వేలు అందజేశారు. అనంతరం తల్లిదండ్రులకు అన్ని విధాలుగా పోలీస్‌శాఖ అండగా ఉంటుందని ఎస్‌ఐ తెలిపారు.

బడిబయటి పిల్లలపై దృష్టి పెట్టాలి



కేటీదొడ్డి: బడిబయట పిల్లలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కుచినెర్ల, సుల్తాన్‌పురం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింహులు, సీఆర్‌పీ శివరాజ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాలల సంరక్షణపై అవగాహన

ఎర్రవల్లి: మండలంలోని ధర్మవరంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం బాలల సంరక్షణపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ లీగల్ అధికారి శివ, కోదండాపురం ఎస్‌ఐ స్వాతి మాట్లాడారు. బాలల చట్టాలతో పాటు వారి సమస్యలు, వారి పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం బాలబాలికల కోసం కల్పించిన హక్కులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం బాలల సంరక్షణ కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్య, చైల్డ్‌లైన్ సిబ్బంది లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, తదితరులు ఉన్నారు.

చిన్నతాండ్రపాడును సందర్శించిన ఎంపీడీఓ

అయిజ: మండలంలోని చిన్నతాండ్రపాడులో ఎంపీడీఓ వెంకటయ్య ప్రభుత్వ పాఠశాల పని తీరును పరిశీలించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించారు. పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో వ్యాక్సినేషన్ వివరాలు ఏఎన్‌ఎం మేరి, ఎంఎల్‌హెచ్‌పీ రేణుకలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీ ఓ రాకేష్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి ఉన్నారు.

ఉపాధ్యాయులు సమసమాజ నిర్మాతలు

గట్టు: సమ సమాజ నిర్మాణంలో బడులు, ఉపాధ్యాయులు కీలకమని ఎంఈఓ నర్సింహులు అన్నారు. గ్రామ స్వరాజ్యం 11వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాయాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులను గురువందనం కార్యక్రమంలో భాగంగా ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. సన్మానం పొందిన వారిలో నల్లారెడ్డి(హెడ్మాస్టర్,గట్టు), కృష్ణయ్య(పీడీ), కృష్ణమూర్తి, (ఎస్‌ఏ,గట్టు), అశ్వని(హెడ్మాస్టర్,రాయాపురం),గుంటి గోపిలత(ఎస్‌ఓ,కస్తూర్బా, గట్టు), లతారెడ్డి(హెడ్మాస్టర్,గట్టు), మహేశ్వరి (ఎస్‌జీటీ, తుమ్మలచెరువు), జ్యోతి(హెడ్మాస్టర్, జోకన్‌గట్టు), అలివేలమ్మ(ఎస్‌జీటీ,చాగదోణ), శిరీష(ఎస్‌జీటీ, ఇందువాసి)లు ఉన్నారు. ఎంఈఓ నర్సింహులు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు.విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే నైతిక విలువలు నేర్పుతూ తీర్చిదిద్దాలన్నారు. గట్టుకు చెందిన గ్రామ స్వరాజ్యం సంస్థ 11 ఏళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గట్టు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నల్లారెడ్డి, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరమ్ అధ్యక్షుడు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, హెడ్మాస్టర్ అశ్వని, కృష్ణయ్య, కృష్ణయ్య, కృష్ణమూర్తి, పరశురాం, రమేష్, నర్సింహులుగౌడు, శ్రీనివాసులు, బుడ్డప్ప, వీరేష్, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ ర్యాలీ

అలంపూర్: నియోజకవర్గంలో మిలాద్-ఉన్-నబీ ర్యాలీని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అలంపూర్ మున్సిపాలిటీలో మిలాద్-ఉన్-నబీని పురస్కరించుకొని ముస్లింలు గురువారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సబ్జీమండి వద్ద ఉన్న జుమ్మా మజ్జీద్ నుంచి గాంధీచౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఆయా వార్డులోని ముస్లిం మైనార్టీ నాయకులు సమూహంగా తరలి వచ్చారు. ఆయా కాలనీల మీదుగా అమీనద్దీన్‌బాబ దర్గాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద పండ్లు పంపిణీ చేశారు. సీఐ రవిబాబు, స్థానిక ఇన్‌చార్జి ఎస్‌ఐ ఎండీ బాషలు ర్యాలీని పర్యవేక్షించారు. మైనార్టీ నాయకులు రుక్ముద్దీన్, మన్సూర్, షఫీ అహ్మద్, ఖలీల్, ముజీబ్, బాష, అల్లబఖష్, ముస్తఫ, తన్వీర్, ఇంతీయాజ్, అబ్దుల్లా, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో మిలాద్-ఉన్-నబీ ర్యాలీ

అయిజ: మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు జెండాలు పట్టుకొని భారీ ఎత్తున శాంతి ర్యాలీ నిర్వహించారు. కోట్లవీధిలోని మారెమసీద్ వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమైంది. సంతబజార్, ఒల్లూరు పేట, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, అంబేడ్కర్ చౌక్, తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ చేశారు. డీఎస్పీ సత్యనారాయణ, శాంతినగర్ సీఐ టాటా బాబు, ఎస్‌ఐ విజయభాస్కర్, రాజోళి ఎస్‌ఐ జగదీశ్వర్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

భీమవరంలో స్వచ్ఛత హీ సేవ

అలంపూర్ రూరల్: అలంపూర్ మండలంలోని భీమవరంలో గురువారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయుడు, డీఆర్‌డీఏ ఐకేపీ ఏపీఎం ప్రవీణ, సీసీ సునంద, వీఓఏ అధాకర్ నాయుడు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉండవెల్లి: ప్రతి గ్రామంలో అభివృద్ధిపై అడుగులు వేసేందుకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని అక్టోబర్-2 వరకు నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి అధికారులు, కార్యదర్శులు హాజరు కావాలని జెడ్పీ సీఈఓ కాంతమ్మ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడం లేదని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి పనులపై ఏపీఓ సౌజన్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో టీఏలు ఉన్నారు.

మల్దకల్: విద్యార్థులు చదువుతో పాటు పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నర్సింహులు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామాంజనేయులుగౌడ్‌లు విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ చెత్తసేకరణ పనులు చేపట్టారు. కార్యక్రమంలో అధ్యాపకులు భాగ్యలక్ష్మి, గోవర్ధన్‌శెట్టి, దేవసేనారెడ్డి పాల్గొన్నారు.



అలంపూర్‌లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు



మల్దకల్‌లో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

మానవపాడు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు.

శాంతినగర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి కోరారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

సీడీపీఓ నాగరాణి



మల్దకల్‌లో గర్భిణులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీడీపీఓ, అంగన్‌వాడీలు

మల్దకల్: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని సీడీపీఓ నాగరాణి సూచించారు. గురువారం మండలంలోని బిజ్వారంలో పోషణ మాసంను పురస్కరించుకుని గర్భిణులు, బాలింతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాలు ఎక్కువ ఉండే పాలు, గుడ్లతో పాటు ఆకుకూరలను తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం గర్భిణులు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పార్వతమ్మ, వరలక్ష్మి, లక్ష్మీదేవి, అనంతమ్మ, ఆశాలు కాంతమ్మ, జ్యోతి, భారతి, పాల్గొన్నారు.

గట్టు: పోషణ మాసంలో భాగంగా మాచర్ల గ్రామంలోని 1, 4వ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాసంతి మాట్లాడారు. మున్నీనాయక్, అంగన్‌వాడీ టీచర్లు నాగవేణి, నారాయణ మ్మ, ఆశా వర్కర్ శోభ, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

అయిజ: మండలంలోని మేడికొండ అంగన్‌వాడీ కేంద్రంలో ఇన్‌చార్జి సీడీపీఓ నాగరాణి పోషణమాసం నిర్వహించారు. చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం తిమ్మారెడ్డి, పీఎస్ హెచ్‌ఎం రాజశేఖర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.